రెగ్యులర్ ఉద్యోగులకు ఆహ్వానం

నెల్లూరు :వైద్య ఆరోగ్యశాఖలో ఇప్పటి వరకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రెగ్యులర్ నియామక పత్రాలు అందుకున్న 115 హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మసి స్టులు, ల్యాబ్ టెక్నిషి యన్లను ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (హంస)లోకి ఆహ్వానిస్తున్నామని ఆ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్ నందు వైద్య, ఆరోగ్య శాఖలో రెగ్యులర్ నియామక పత్రాలు అందుకుంటున్న 115 హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లకు ఏపీ జిఇఎఫ్ చైర్మన్, హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జనరల్ సెక్రెటరీ బి.కమల్ కిరణ్, ఏపీ జిఎఫ్ జనరల్ సెక్రెటరీ దేవి రెడ్డి రమణారెడ్డి అభినందనలు తెలియజేశారు హంస అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ వై వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శేషగిరిరావు జిల్లా ఉపాధ్యక్షులు మురళి, జలీల్ అహ్మద్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు హరీష్ రెడ్డి ఉన్నారు.

తెలుగు తమ్ముళ్ల మౌన రోధన..!

-అధినేతపై ఆగ్రహ జ్వాలలు
-పార్టీ నేతలను కాదని బయట వ్యక్తులకు ప్రాధాన్యత
-చంద్రబాబు బుజ్జగింపులు

తెలుగు తమ్ముళ్లు మౌనంగా రోధిస్తున్నారు. మారుతోన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్టీకోసం పనిచేసిన నేతలను కాదని, ఆర్థికంగా బలంగా ఉండి, ఇతర పార్టీల నుంచి వలస వచ్చే నేతలతోపాటు, పొత్తులతో తమ రాజకీయ భవిష్యత్తు అంధకారంగా మారిందని ఆపార్టీనేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధినేత నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి, బిజెపి పొత్తు విషయం ఇక్కడ సీట్ల పై పెద్దగా ప్రభావం చూపకపోయినా, వైసిపి నుంచి టిడిపిలోకి వస్తున్న నేతలకే ప్రాధాన్యత ఇవ్వడం, పార్టీకి విధేయులుగా ఉండి, కష్టకాలంలో పనిచేసిన వ్యక్తలను పక్కన పెట్టడంతో అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఈ పరిణామాలతో చంద్రబాబునాయుడు సొంత పార్టీ నేతలను బుజ్జగించే పనిలో ఉన్నారు. ఏం జరుగుతుందో చూడాలి..

పనబాక లక్ష్మీ

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

అబ్దుల్ అజీజ్

బొల్లినేని రామారావు

ఇంటూరి నాగేశ్వరరావు

పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

మాలేపాటి సుబ్బానాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతినిధి తెలుగుదేశం పార్టీకి ఓవైపు ఇతర పార్టీల నుంచి వస్తున్న నేతలతో సంతోషంతో ఉండగా, సొంత పార్టీలను పక్కన పెట్టితో తలనొప్పిగా మారిందని తెలుస్తోంది. 2024 ఎన్నికలకు కీలకం కావడంతో డబ్బు ఖర్చుపెట్టి, గెలుపు గుర్రాలు ఎక్కగలిగే అభ్యర్థుల కోసమే చంద్రబాబునాయుడు సర్వేల పేరుతో మాయ చేస్తున్నారని ఆపార్టీ నేతలంటున్నారు. గత పరిస్థితులు ఎలా ఉన్నా 2019 వైసిపి అధికారంలోకి వచ్చాక ఆపార్టీ నేతలు అనేక ఇబ్బందులు, కేసులు, దాడులు ఎదుర్కొన్నారు. ఈ ధపా టికెట్ తమకే వస్తుందని ఆశతో అనేక నియోజకవర్గాల్లో నిధులు ఖర్చు చేశారు. ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో వైసిపి నేతలు, ఎన్ ఆర్ఐలు, భారీగా ఖర్చుపెట్టగలిగే నేతలు వైసిపిలోకి వస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వచ్చేవారందనీ ఆహ్వాని స్తున్నారు. వచ్చినా వారంతా టికెట్స్ ఆశించడంతో ఎక్కువ ప్రాధాన్యత వారికే ఇస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీ నేతలను మాత్రం త్యాగం చేయాలని చెబుతుండడంతో ఆపార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఎన్నికల్లో పనిచేయాలా వద్దా అనే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐదేళ్లు తాము పనిచేస్తే ఇప్పుడు మళ్లీ పక్కన పెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చేవారు ఎన్ఆర్ఐలు, డబ్బులు ఖర్చుచేసేవారికే ప్రాధాన్యత ఇస్తారా ? అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొందరిని పిలిచి మాట్లాడినట్లు తెలిసింది. జనసేన, బిజెపి నేతలు కలిసి పనిచేసే విషయం పక్కన పెడితే సొంత పార్టీనేతలను ఎలా సముదా యించాలో తెలియని పరిస్థితుల్లో ఆపార్టీ ఉందని నేతలం టున్నారు.

అధినేత నిర్ణయంపై ఆగ్రహం..!

రాష్ట్ర ప్రయోజనాలంటూ పొత్తుల అంశం పక్కన పెట్టినా, గెలుపు గుర్రాల కోసం చంద్రబాబు నాయుడు ఎత్తులు వేస్తున్నారు. ఈ పరిస్థితి ఆపార్టీలోని కొందరి నేతలకు ఆగ్రహం తెప్పిస్తోంది. నియోజకవర్గాల్లో బలమైన నేత లేకుంటే కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అలా కాకుండా గెలుపు ఒక్కటే టార్గెట్‌గా పెట్టి పార్టీకోసం పనిచేసి నేతలను పక్కన పెడుతున్నారనే విమర్శలున్నాయి. టిడిపి సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సీటు విషయంలోనూ ఇప్పటి వరకు తేల్చలేదు. ఇక్కడ పదే పదే సర్వేలు నిర్వహి ంచడం, అభ్యర్థి మారుతారని ప్రచారం జరగడంతో ఆయన అను చరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పెట్టి నప్పటి నుంచి పనిచేసిన వ్యక్తికి సీటు గ్యారెంటీ లేదా ? డబ్బులున్న వక్తుల కోసం అన్వేషిస్తారా ? అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు పిలిచి మాట్లాడినా కొలిక్కిరాలేదు. కావలి నియోజ కవర్గంలో మాలేపాటి సుబ్బానాయుడు నిన్నటి వరకు ఇన్‌ఛార్జ్‌గా ఉండగా ఇప్పుడు కావ్య కృష్ణారెడ్డికి టికెట్ ఇచ్చారు. చంద్రబాబు పిలిచి బుజ్జగించారు. ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఉండగా, ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌ను ఇక్కడ అభ్యర్థిగా పెట్టిన విషయం తెలిసిందే. తాను పనిచేయనని భీష్మించుకున్నారు. నెల్లూరు నగరం నుంచి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి అబ్దుల్ అజీజ్ టికెట్ ఆశించినా చివరికి పి.నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. తిరుపతి ఎంపి, సూళ్లూరుపేట ఎంఎల్ఎ సీటు ఇస్తారని ఆశపడ్డ పనబాక లక్ష్మీ గాలిలో ఉన్నారు. కందుకూరు నియోజకవర్గం నుంచి ఇంటూరు నాగేశ్వరరావు కోవూరులో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నిన్నటి వరకు పనిచేశారు. ఇప్పుడు ఇక్కడ కొత్త అభ్యర్థుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ఎప్పటి నుంచో పార్టీకోసం పనిచేస్తున్న నేతలను కాదని, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి, కొత్త వారికి అవకాశాలు ఇస్తుండడంతో తెలుగు తమ్ముళ్లు మౌనంగా రోధిస్తున్నట్లు తెలుస్తోంది. సీనియర్లకు రెండో జాబితాలోనైనా అవకాశం ఇస్తారా లేదా అం టూ ఆపార్టీనేతలు ఎదురు చూస్తున్నారు. ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలి..

లౌకిక పార్టీలను ఆదరించండి..

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

రానున్న ఎన్నికల్లో మతతత్వ బిజెపి, దానికివ వత్తాసు పలికే టిడిపి, జనసేన, నిరంకుశ వైసిపిని ఓడించాలని, లౌకిక పార్టీల కూటమిని ఆదరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని నవాబుపేట ప్రాంతంలోని జలకన్య విగ్రహం ప్రాంతం నుంచి ప్రజల వద్దకు సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి మత ఘర్షణలను ప్రోత్సహిస్తూ మైనారిటీలు, దళితులపై , క్రిస్టియన్లపై దాడులకు పాల్పడుతుందన్నారు. అటువంటి పార్టీకి ప్రజలు తమ ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొంది అధికారాన్ని చేజిక్కిం చుకున్న పాలకులు ప్రజల సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించ లేదన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి సవాళ్లు, ప్రతి సవాళ్లతో చట్టసభలను యుద్ధభూమిలాగా మార్చేశారన్నారు. ఇటువంటి సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, చట్ట సభల గౌరవానికి భంగం కలగకుండా, హుందాగా వ్యవహరిస్తూ నేటి రాజకీయాలను మంచి మార్గంలో నడిపేందుకు, సమాజ అభివృద్ధికి బాటలు వేసేటటువంటి పార్టీలను ప్రజలు, మేధావులు ఆదరించాల్సిన సమయం ఆసన్నమైం దన్నారు. లౌకిక పార్టీలైన వామపక్షపార్టీ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ మరి ఇతర ప్రజా సంఘాలతోపాటు కలిసి వచ్చే ఇతర రాజకీయ పార్టీలను కలుపుకోని రాష్ట్రంలో పోటీ చేయబోతున్నారన్నారు.బిజెపికి మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించి సిపిఎంకి ఓటర్లు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నగరంలో సిపిఎం గతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన పోరాటాలు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ వంటి కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ వైసిపి, టిడిపి, జనసేన మూడుపార్టీలు బిజేపి అడుగులకు మడుగులొత్తుతు న్నాయన్నారు. ఎపికి ద్రోహం చేసిన పార్టీలు ఏవైనా ఉండాయా అంటే అవి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలే అన్నారు. మతసామరస్యానికి విఘాతం కల్పిస్తున్న బిజెపితో ఈ మూడు పార్టీలు చెట్టాపట్టాలువేసుకోని తిరుగుతున్నాయని విమర్శించారు. బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనలకు వ్యతిరకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేసే సిపిఎం నగర నియోజకవర్గానికి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. ఓటర్లు ఆదరించి తమ ఓటర్లు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై తమ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఎం నాయకులు జి.నాగేశ్వరరావు, పి.సూరిబాబు, శ్రామిక మహిళా నాయకురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, టి.శివకుమారి, స్థానిక శాఖ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీ చేపట్టిన సిపిఎం నాయకులు

ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

కారు బోల్తా - ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-గుడ్లూరు : కారు బోల్తా కొట్టిన సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలైన సంఘటన గుడ్లూరు మండలం మోచర్ల దగ్గర జరిగింది. జాతీయ రహదారిపై కారు బోల్తా కొట్టి రోడ్డు పక్కన పడటంతో శనివారం వేకువకుజామున ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను హైవే మొబైల్ వాహనం ద్వారా కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రామాయపట్నం పోర్టులో ఉద్యోగాలు చేస్తున్న కొందరు సింగరకొండ తిరునాళ్లకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది.

మాలకొండలో ఇంటూరి దంపతులు

'మాలకొండ'లో యాత్రికుల సందడి

ప్రజాశక్తి వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో శనివారం యాత్రికుల సందడి నెలకొంది. కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జీ ఇంటూరి నాగేశ్వ రావు తన సతీమణి సౌజన్యతో కలిసి ఆలయాన్ని దర్శిం చుకున్నారు. నాగే శ్వరరావు దంపతులకు ఆలయ అధికారులు ఆలయ సకల మర్యాదలతో కలిసి స్వాగతం పలికారు. నాగేశ్వరావును సత్కరిం చారు. ఆయన వెంట టిడిపి నాయకులు కామినేని అశోక్ తదితరులు ఉన్నారు.

ఆదాయం రూ.8,65,273

మండలంలోని మాలకొండ లక్ష్మీరసింహ స్వామికి శనివారం భక్తుల నుండి రూ.8,65,273 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కే.బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ఆదాయం వివిధ రూపల్లో వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు : ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాల్లోనే కానుపులు చేయించుకోవాలని వైద్య అధికారిని ఎస్.కె సబిహా సుల్తాన్ అన్నారు. ప్రధానమంత్రి సురక్ష మాతత అభియాన్ పథకం కింద గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రంలో 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు శనివారం నిర్వహించారు. వైద్య అధికారులు మాట్లాడుతూ కాన్పులు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాల్లోనే సురక్షితంగా జరుగుతాయని అవసరమైన అన్ని సౌకర్యాలు మందులు ఉచితంగా అందజేయబడునని ప్రభుత్వ వాహనం ద్వారా ఇంటి దగ్గర నుంచి నేరుగా ఆసుపత్రిగా తీసుకువచ్చి అవసరమైన పరీక్షలు నిర్వహించి కాన్పు సుఖంగా చేయబడున నీ వైద్య అధికారులు తెలిపారు., అనంతరం అరటి పండ్లు వేరుశనగ ముద్దలు అందజేశారు. ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రారం కొన సాగిస్తున్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని 17వ వార్డురావిచెట్టు అరుగు, గోపాల్ నగర్ ప్రాం తాలలో ప్రచారం కొనసాగించారు..అనంతరం శంఖా రావం కార్యక్రమంలో భాగం గా, ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గు రించి ప్రచారం చేశారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, యువతకు భారీగా ఉద్యోగాలు, బీసీలకు రక్షణ చట్టం, రైతన్నలకు ఆర్థిక సహాయం పథకాల గురించి విడమరిచి వివరించారు రానున్న ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలన్నారు.

మహిళల అభివృద్ధిపై దృష్టిసారించాలి

మహిళా దినోత్సవ కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళల అభివృద్ధిపై పాలకులు ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరముందని, అప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని శ్రామిక మహిళా రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి పేర్కొన్నారు. స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యుటిఎఫ్, ఐద్వా, అంగన్‌వాడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఆశా వర్కర్స్ యూనియన్, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు షేక్ మస్తాన్‌బీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా శ్రామిక మహిళా రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ "ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్" అనే ప్రచార థీమ్‌తో కలిపి ఈ ఏడాది "మహిళలు పెట్టుబడి పెట్టండి- పురోగతిని వేగవంతం చేయండి" అన్న అర్థవంతమైన సరికొత్త నినాదమన్నారు.అభివద్ధి ప్రతి అంశంలో మహిళలను చేర్చే వారి సామర్థ్యాన్ని గుర్తించి, ఉపయోగించుకోవాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలను కోరడంపై దష్టి కేంద్రీకరించబడిందన్నారు. ఈ నేపథ్యంలో మహిళల అభివద్ధికి తోడ్పాటు అందించాల్సిన ఆవశ్యకతపై ప్రతి ఒక్కరూ దష్టి సారించాలన్నారు. ఆ దిశగా కార్మిక సంఘం(సిఐటియు), యుటిఎఫ్, ఐద్వా సంఘాలు, అంగన్‌వాడీలు కలిసి మెలిసి పోరాటాలు ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. మొట్టమొదటి చైతన్య వంతమైన టువంటి స్త్రీ సావిత్రిబాయి పూలే అని ఆమె ఎంత మంది మహిళలకు విద్యాబుద్దులు నేర్పి చైతన్య పరిచి సమాజాభివృద్ధికి తోడ్పాటునందించారన్నారు. పాఠశాలల్లో తరగతి గదుల్లో విద్యార్థులకు విద్యాభోదన చేసే ఉపాధ్యాయులు గాని, కుటుంబంలోని ప్రతి మహిళా తమ పిల్లలకు పుస్తకాల్లోని పాఠ్యాంశాలే కాకుండా సమాజాన్ని అధ్యయనం చేసుకోని అన్యాయాన్ని ఎదిరించి, అభివృద్ధి వైపు అడుగులు వేసేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ముఖ్యంగా నేటి సమాజంలో అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారు అక్కడ అనేక విధాలుగా శారీరకంగా, మానసికంగా, దోపిడీ అవుతున్నారు దాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ పది సంవత్సరాల కాలంలో మహిళలకి రక్షణ లేకుండా పోయింది. ప్రధానంగా ఉత్తరప్రదేశ్, మణిపూర్, రాష్ట్రాల్లో మహిళల్ని శారీరకంగా వేధింపులు చేసి కులాల మధ్య జాతుల మధ్య చిచ్చు రేపి రాజకీయాలకు వాడుకుంటుందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గాలపై ఉక్కు పాదం మోపుతుందని ఇటీవల జరిగిన పోరాటాలే దానికి సాక్ష్యం అని తెలిపారు అంగన్‌వాడీ పోరాటం, ఉపాధ్యాయుల పోరాటం, మున్సిపల్ వర్కర్స్ పోరాటం ఇవన్నీ శ్రామికులను ఐక్యం చేశాయని ఈ పోరాటాల్లో పాల్గొన్న మహిళలందరికీ ఉద్యమ జేజేలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ డి.అన్నపూర్ణమ్మ , ఎల్ఐసి మహిళా విభాగం గాయత్రి, ఆర్‌టిసి నాయకురాలు రాజమ్మ, మున్సిపల్ రంగం నుంచి టీ భాగ్యమ్మ , అంగన్‌వాడీ వర్కర్స్ నగర అధ్యక్ష కార్యదర్శులు కామాక్షి , రజిని, ఆశా జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు రమాదేవి, సుభాషిణి, మహిళా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సుబ్బమ్మ, మహిళా సంఘంనాయకులు షాహినా బేగం, వరలక్ష్మి, జన విజ్ఞాన వేదిక నాయకులు విజయలక్ష్మి, డికెడబ్ల్యూ కళాశాల విశ్రాంతి లెక్చరర్ భారతి శ్యామల, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకురాలు కుసుమకుమారి

మాట్లాడుతున్న శ్రామిక మహిళా రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..!

ప్రజాశక్తి-నెల్లూరు :మూలాపేట మూలస్థానేశ్వర స్వామి రథోత్సవం కారణంగా రామయ్యబడి ఫీడర్, రాజావారి ఫిడర్ పరిధిలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ.సోమశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11 కె.వి. రామయ్య బడి ఫీడర్, 11 కె.వి. రాజావారి ఫీడర్‌లో విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు. ఈ కారణంగా మూలపేట, రాజావారి వీధి ,పల్లె మిట్ట, చెముండి వారి తోట, శివాలయం టెంపుల్ పరిసర ప్రాంతాలు, కొండదిబ్బ, బ్రాహ్మణ వీధి, శాంతినగర్ నందు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా 33/11 కె.వి.ఇరుకాలమ్మ టెంపుల్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి నవబాల ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. శివగరి కాలనీ, రాజీవ్ స్వగహ, సాయి నగర్, ఇరుగాళమ్మ సంఘం తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కందుకూరు

అధికార వైసిపికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఆ పార్టీని వదిలి టిడిపి కండువాలు కప్పుకున్నారు. శనివారం గుడ్లూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ వైస్ సర్పంచ్ టెంకం కొండయ్య, చేతల వెంకటేశ్వర్లు, దాసరి మురళి ఇంకా పలువురు టిడిపిలో చేరారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. నాయుడుపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు టెంకం మల్లికార్జున, బొర్రా మల్లికార్జున, బొక్క కొండలరావు, రాజశేఖర్ ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరారు. గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చిత్తారి మల్లికార్జున పాల్గొన్నారు.

ఇంటూరి సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

విద్యార్థులకు పరుగు పందెం పోటీలు

ఉలవపాడులో..

ఉలవపాడు : మండలంలోని కరేడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో శనివారం నెహ్రూ యువ కేంద్రంశ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారి సహకారంతో "మీకోసం" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న "నారి శక్తి" కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని లకు పరుగు పందెం పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కిలారి సింధు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటే ఆ కుటుంబాలు శక్తివంతంగా బాగుంటాయని తద్వారా శక్తివంతమైన సమాజం ఏర్పడు తుందని అందుకే మహిళలు ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. సంస్థ అధ్యక్షులు దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి శరీర పౌష్టికం పట్ల అవగాహన పెంచుకోవాలని మంచి వ్యాయామం చేస్తూ దఢంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యం వంతం గా ఉంటారన్నారు. .సెక్రటరీ బాబ్జి మాట్లాడుతూ ఆరోగ్య మే మహాభాగ్యం విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వ్యాయామం చేస్తూ శరీరాన్ని దఢంగా తయారు చేసుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు :పట్టణంలోని కస్తూరిబా గాంధీ విద్యానిలయం లో నెహ్రూ యువకేంద్రం, నెల్లూరు కో ఆర్డినేటర్ ఎ . మహేంద్ర రెడ్డి సూచన మేరకు కందుకూరు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నారి శక్తీ ఫిటినెస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. అతిథులుగా పాల్గొన్న న్యాయవాది కొత్తూరి శివ కుమార్, ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. భారతీయ సంస్కృతి లో స్త్రీలు శక్తిస్వరూపులు, దేశంలోని ప్రతి మహిళా ఆరోగ్యంగా ధృడంగ ఉండాలి, ప్రతిమహిళ లోని శక్తిని వెలికి తీయడం, మెరుగైన ఆరోగ్యం, విశ్వాసం, ఫిటినెస్ ద్వారా మహిళను శక్తీ వంతం చే యడంలో భాగంగా కేజీవీబీ విద్యాలయం లోని విద్యార్థినులకు పరుగుపందెం పోటీలు నిర్వహి చామని తెలిపారు. పోటీలలో వేజేతలైన ఎం. లక్ష్మి, డి వెన్నెల, వి.కోమలిలకు టీ షర్ట్స్ , బహు మతులు పంపిణిచేసి విద్యార్థులను అభినందించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ వి.స్వాతి, పి.ఈ.టి. ఎన్.లక్ష్మి , శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు, స భ్యులు శ్రీనివాసులు చీదెళ్ళ మణికంఠ, గుర్రం అల్లూరయ్య, కోట వెంకటేశ్వర్లు,టి.సుభాష్ ఉన్నారు.


కందుకూరులో..

వలేటివారిపాలెం: మండలంలోని జమీన్ ఉప్పలపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో నారీ శక్తి పిట్స్ నెస్ ట్రస్ట్ సంస్థ ప్రతినిది నందిపాటి రమేష్ ఆధ్వర్యంలో బాలికలకు 500 మీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి 9వ తరగతి విద్యార్థిని డి. మమత, రెం డవ బహుమతి 8వ తరగతి విద్యార్థిని ఎం వైష్ణవి, మూడవ బహుమతి 7వ తరగతి విద్యార్థిని మైథిలీ బహుమతులు సాదించారు.



కార్యకర్తలకు అండగా ఉంటాం..!

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉన్నానని, ఏ కష్టం వచ్చిన వారికి అండగా నిలిచి భరోసా కల్పిస్తుండడంతో తమకు మద్దతుగా టిడిపిలోకి వలసలు రోజురోజుకు పెరుగుతున్నాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.దొంతలి గ్రామ వైసీపీ కీలక నేత చండి శంకరయ్య యాదవ్ వారి సతీమణి ఎంపీటీసీ సభ్యురాలు చండి.అరుణమ్మ వారి సహచరులు శనివారం వైసిపికి రాజీనామా చేసి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. ఈ సందర్భంగా చండి. శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సామాన్య ప్రజలకి నిరంతరం అందుబాటులో ఉండి తన వెంట నడిచే కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలాకాపాడుకుంటాడన్నారు. అందుకే టిడిపిలో చేరినట్లు తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక కెజిబివి విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారీశక్తి ఉమెన్స్ 500 మీటర్లు రన్స్ కార్యక్రమాన్ని జిల్లా నెహ్రూ యువ కేంద్రం వారి సౌజన్యంతో యూత్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఆర్ఇడి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు వాగాల శ్రీహరి నిర్వహించారు. విద్యార్థినులకు 500 మీటర్లు పరుగు పందెం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఉమెన్స్ డే సందర్భంగా ప్రతి విద్యార్థి శారీరిక ఫిట్‌నెస్‌తో ఉండాలనే నినాదంతో ఫిట్ నారీశక్తి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అలాగే 500 మీటర్స్ పరుగు పందెంలో పాల్గొన్న సుమారు వందమంది విద్యార్థులలో మొదటి, ద్వితీయ, తృతీయస్థానాలు వచ్చిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రన్ డ్రెస్‌లో 9వ తరగతి విద్యార్థిని యు కస్తూరి, ద్వితీయ బహుమతి జి.శ్రీవల్లి టెన్త్ క్లాసు, తృతీయ బహుమతి ఎస్.మానస టెన్త్‌క్లాస్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు లక్ష్మీదేవి, కెనరా బ్యాంకు ఆఫీసర్ టీ కోనయ్య నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ సంస్థ ఆర్గనై జింగ్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్‌మెంబర్స్, విద్యార్థులు హాజరయ్యారు.

మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : జామియా మసీదులోని ముస్లిం సోదరులతో కలిసి తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ శనివారం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. వింజమూరు పట్టణంలోని వైశ్య బజార్లో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసే జామియా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ఇమామ్ సాబ్, కాకర్ల సురేష్‌తో ప్రార్థనలు జరిపించారు. అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా కాకర్ల సురేష్ ఉండాలని ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ముస్లిం సోదరులను పరిచయం చేసుకొని వారికి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. మాచర్ల శ్రీను కోరిక మేరకు ఇద్దే పాపు వద్ద వెళ్ళి దుస్తులను ఐరన్ చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే రజకులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. తెలుగుదేశం హయాంలో ఇస్త్రీ పెట్టెను ఉచితంగా ఇచ్చారని దాని ద్వారా జీవనోపాధి పొందుతున్నట్లు శ్రీను తెలిపారు. అనంతరం సిద్ధార్థ నగర్కు చెందిన టిడిపి కార్యకర్త జ్యోతి పెంచలరావును పార్టీ కార్యకర్తలతో సురుగ్గా పాల్గొనాలని తెలిపారు. పాత బస్టాండ్ సెంటర్లో కాకర్ల అభిమానులు కలుసుకుని చేశారు. అందరికీ అభివాదం తెలుపుతూ పార్టీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, కాకర్ల వెంకట్, షేక్ ఖాజావలి, హజరత్ నాయుడు, ముస్లిం సోదరులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

'కెజిబివి' స్కూల్లో 'నారీశక్తి' వేడుకలు

ప్రజాశక్తి-కలిగిరి : ప్రజాసత్తా ఆధ్వర్యంలో, నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి సహకారంతో, ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగం శోభనబాబు అధ్యక్షతన కలిగిరిలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో శనివారం నారీశక్తి వేడుకలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా మార్చి 9న నిర్వహిస్తున్న నారీ శక్తి ఫిట్‌నెస్ రన్, నారీ శక్తి సదస్సు కార్యక్రమాలలో భాగంగా ప్రజాసత్తా, కార్యక్రమాలు అధినాయకత్వం ఎం.జి.సురేష్ కుమార్ అభివర్ణించారు. సమాజంలో స్త్రీలు లేకుంటే ప్రధాని, ముఖ్యమంత్రులతో సహా ఎవ్వరూ ఈ సృష్టిలో ఉండరని తెలిపారు. సమాజంలో జరిగే అన్యాయాల స్త్రీలే కాబట్టి ప్రతి మహిళ శారీరక, మానసిక దృఢత్వాలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థినులకు ఎటువంటి సమస్యలైనా టీచర్లు లేదా ప్రిన్సిపల్‌కు తెలియజేసి సహాయ, సహకారాలు పొందాలన్నారు. ప్రజాసత్తా జాతీయ అధ్యక్షులు పులగం శోభనబాబు, కెజిబివి ప్రిన్సిపల్ కె.సుధీర, విద్యార్థిని ఎస్.పౌరిక మాట్లాడారు. నారీ శక్తి ఫిట్‌నెస్ రన్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్, క్రీడాకారులు ఎస్.కె.ఇబ్రహీం, కెజిబివి పిఇటి కె.స్పందనలో పర్యవేక్షణలో విద్యార్థినులకు 500మీటర్ల పరుగులు పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బి.సూర్య, జి.రమ్య, టి.భవాని విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విజేతలకు మైభారత్ లోగోతో ఉన్న క్యాప్, టీ-షర్ట్, కప్‌లను బహుకరించారు. విద్యార్థులు కె.రాజేశ్వరి, పి.వేమలక్ష్మి, కె.శిరీష పాడిన పాటలు పాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు జి.కవిత, డి.దీప్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక కస్తూర్బాగాంధీ విద్యా నిలయం (కెజిబివి) ముసునూరులో శనివారం నెహ్రూ యువకేంద్రం, నెల్లూరు (కేంద్ర ప్రభుత్వ సంస్థ, ఢిల్లీ) కోఆర్డినేటర్, ఏ.మహేంద్ర రెడ్డి నెల్లూరు వారి సౌజన్యంతో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు, షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు భారత్ విక్షిత్ భారత్ -నారి శక్తి ఫిట్‌నెస్ పరుగు పందెం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఆటలకు కొంత సమయం కేటాయిస్తే విద్యార్థులలో జ్ఞాపకశక్తి, మేధాశక్తి, దృఢత్వం, ఉల్లాసంగా ఉండి చదువులో మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఈ ఆటల పోటీలలో విజేతలైన, పి.అలేఖ్య, కె.నిరీక్షణ, ఎస్.సాత్వికలకు బహుమతులు, టీ షర్ట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉమెన్ ఫోర్స్ సి.శారద, సంయుక్త సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్ ఖాదర్‌బాషా, రత్నమ్మ ఫౌండేషన్ ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు, వై కె ఎస్ వాలంటీర్లు, పి.లోకేష్, ఎ.గోవిందం, తదితరులు పాల్గొన్నారు.

'పోతుగంటి అలేఖ్య'కు సత్కారం

ప్రజాశక్తి-కావలి : తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శిగా పోతుగంటి అలేఖ్య నియమితులైన సందర్భంగా శనివారం కావలి వాసవి వనిత క్లబ్ లెజెండ్స్ వారు "పోతుగంటి అలేఖ్య"కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు రావడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. మహిళలు కూడా ఉన్నత స్థానం కల్పించిన వారికి కూడా అభినందనలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ అనుమలశెట్టి కామాక్షి, ప్రెసిడెంట్ ఇప్పుటూరి హేమలత సెక్రటరి, మట్టా రజని, ట్రెజరర్ సెంగొపల్లి గీత, వాసవి లెజెండ్స్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లెజెండ్స్‌కు ధన్యవాదాలు అని వాసవియన్ వనితలెజెండ్స్ ప్రెసిడెంట్ ఇప్పుటూరి హేమలత తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో పార్టీలు బిజీబిజీ

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయకపోయినప్పటికీ రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో తలమునకలవు తున్నాయి. సిపిఎం నాయకులు నగరంలోని పలువార్డుల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి గత ఎన్నికల్లో తాను చేసిన హామీలు దాదాపుగా అమలు చేశామని, జిల్లాలో అన్ని శాసనసభ స్థానాలు తిరిగి అత్యధిక మెజార్టీతో క్లెయిం చేసుకుంటామనే ధీమా వ్యక్తం చేసింది. ప్రతి పక్ష పార్టీ అయిన టిడిపి మాత్రం జిల్లాలో అన్ని శాసనసభ స్థానాలతోపాటు పార్లమెంట్ స్థానాన్ని గెలిచి తీరుతామని, జనసేన, బిజెపిలతో కలిసి పోటీ చేస్తున్న నేపథ్యంలో తమదే అంతిమ విజయం అంటూ నమ్మకంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు వైసిపి పార్లమెంట్ స్థానానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పోటీకి నిలుపుతామని, దాని వల్ల జిల్లాలోని అసెంబ్లీ స్థానాల్లో వైసిపి అభ్యర్థుల సులువైన విజయం సాధిస్తారని గట్టిపట్టుదలతో వైసిపి అధిష్టానం ఉన్నది. అందరూ అనుకున్న విధంగా వైసిపి పార్టీని వీడిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు తమ వెంట మరికొంత మంది వైసిపి నేతలను టిడిపిలోకి తీసుకెళ్లారు. దాంతో వైసిపి అధిష్టానం ఊహించని విధంగా జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారిపోవడం ఏకంగా వైసిపి జిల్లా అధ్యక్ష పదవి ఖాళీ కావడం, ఎంపిగా పోటీ చేసే ఎవరిని రంగంలో నిలపాలో అర్థంకాక ఆలోచనలో పడిపోయింది. పలువురు పేర్లను పరిశీలన చేసి ఎంపీగా పోటీ చేయాలని వైసిపి అధిష్టానం కోరినప్పటికీ తమకు ఆ పదవి పట్ల ఆసక్తి లేదని తిరస్కరించారు. ఈ పరిస్థితిలో ఎంపీగా పోటీ చేసే గెలుపొందిన మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ అధిష్టానం జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఈ సమయంలో నగరంలో వైసిపి పార్టీ త్రిబులు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ భాధ్యతలు వైసిపి స్వాగతం పలికి బాధ్యత అప్పగించారు. బాధ్యతలను స్వీకరించిన పి.చంద్రశేఖర్‌రెడ్డి వైపు పడింది. రూరల్ నియోజకవర్గం ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసిపి పార్టీ టికెట్టుపై పోటీ చేసి గెలిచినప్పటికీ, తనకు ఆ పార్టీలో గౌరవం లేదని, తనపై విశ్వాసం లేని పార్టీలో ఉండలేనంటూ ఆ పార్టీకి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరారు. అనంతరం టిడిపి పార్టీ కండువా కప్పుకున్న తరువాత, రూరల్ నియోజకవర్గంలో టిడిపి పార్టీ నుంచి పోటీ చేసేందుకు అధిష్టానం నుంచి అనుమతి తీసుకున్న తరువాత తనదైన శైలిలో వైసిపి పార్టీలోని పలువురు నాయకులను టిడిపి వైపు తిప్పుకుంటూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. ఇదిలా ఉండగా వైసిపి నగర నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి నారాయణ నియోజకవర్గాన్ని డెబ్బెనియోకుని అధికార పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది. ఈ క్రమంలో నారాయణ సంస్థల్లో, ఆయన అనుచరుల ఇళ్లపై పోలీసులు సహాయంతో దాడులు నిర్వహిస్తుంది. ఇన్ని దాడులు చేయిస్తున్నా పొంగూరు నారాయణ మాత్రం మనోధైర్యం కోల్పోకుండా గొడుగు కొట్టిన బంతి తిరిగి ఎంత వేగంతో వస్తుందో అంతే వేగంగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.

రైతులను ఇబ్బందులు పెట్టొద్దు..

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-జలదంకి

2021వ సంవత్సరం నుంచి 2022వ సంవత్సరం వరకు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకున్న రైతన్నలకు ఇప్పటికీ హమాలీ, రవాణా ఛార్జీలు, కూలీలు ఇవ్వలేదని, ఆ రైతులకు తక్షణమే ప్రభుత్వం నగదు చెల్లించాలని సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరి మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జలదంకిలోని స్థానిక సురే చెంచురెడ్డి భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం గిట్టుబాటు కాక రైతన్నలు ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వమే రైతులను ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదన్నారు. మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేశారని, అయితే రైతన్నలకు చెల్లించాల్సిన హమాలీ, రవాణా ఛార్జీలు ఇప్పటికీ చెల్లించకపోవడం బాధాకరమన్నారు. అన్నవరం, గట్టుపల్లి, చోడవరం, కమ్మవారిపాలెం, చామదల, తదితర గ్రామాలలో ప్రభుత్వ కొనుగోలు డిసిఎంఎస్ కేంద్రాల ద్వారా దాదాపు 400 మంది రైతన్నలకు కెఎంఎస్, ఆర్ఎంఎస్ సీజన్‌లలో హమాలీ, రవాణా ఛార్జీలు కూలీలు ఇవ్వాల్సి ఉందన్నారు. వ్యవసాయం ఉంటేనే రైతన్నలు రైతు కూలీలు సంతోషంగా ఉంటారన్నారు. వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని, పలు రాష్ట్రాల రైతన్నలు కేంద్ర ప్రభుత్వ తీరుపై ఇప్పటికే నిరసనలు చేపట్టారన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, ప్రభుత్వమే రైతన్నలు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు రైతన్నలకు ఇవ్వాల్సిన హమాలీ, రవాణా ఛార్జీలు ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలం సిపిఎం గ్రామ కార్యదర్శి మేలంగి ఆంథోనీ బాబు, మండల ఉపాధ్యక్షులు బత్తల నరసింహ, మండల వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు కుట్టుబోయిన శ్రీనయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-కావలి : ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మత్స్య సంపదను కాపాడి ఆర్థిక వనరులు చేకూర్చుతున్న మత్స్యకారులను వెంటనే ఎస్‌టి జాబితాలో చేర్చాలని మత్స్యకార సంక్షేమ నాయకులు, సామాజిక కార్యకర్త ఐ.సాయి ప్రసాద్, ఎల్.ఎస్ రాజు ట్రస్టు చైర్మన్ లంకే మహేష్ ప్రకటనలో డిమాండ్ చేశారు. అకస్మాత్తుగా వచ్చే భీకర తుపాన్ ప్రళయాలకు, పెద్దపెద్ద గాలి వానలకు ప్రభుత్వం వారు నిర్మించిన పునరావాస కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. వాటిని వెంటనే ఆధునీకరణ చేసి మత్స్యకారులకు, తీర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చి వారికి రక్షణ ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. అలాగే కాకినాడ సముద్రంలోకి వేసిన "ఫార్మా కంపెనీల పైపులైన్ తొలగించాలని, మురికి నీరు, వ్యర్థ పదార్థాలు రాకుండా జాగ్రత్తలు తీసుకొని మత్స్యసంపదను పెంచుకొంటే ఆర్థిక వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. ఈ కాలుష్యం వల్ల సముద్ర దగ్గరలో వున్న చేపలు చనిపోయి మత్స్యసంపద కరవుతుంది. దాని వల్ల మత్స్యకారులకు చేపలు దొరకక వేటకోసమని ఎన్నోవేల కిలో మీటర్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయ కుండా అటు మంగుళూరు, ఒరిస్సా, తమిళనాడు వెళుతున్నారు. అలాంటి దూర ప్రాంతాలకు వెళ్లి సముద్రంలో వేట కొనసాగి స్తున్న మత్యకారులు ఒక్కోసారి కడలి గాండ్రింపులకు బలైపోతున్నారన్నారు. అలాగే పోర్ట్ కోసం సేకరించిన మత్స్య కార గ్రామాలను దత్తత తీసుకుని వారిని ఆదుకోవాలని తెలిపారు. దగ్గరలో వున్న సముద్ర జలాలను కలుషితం కాకుండా చూసుకొని మత్స్య సంపదను కాపాడు కుందాం - విదేశీ ఆర్థిక మాంద్యం పెంచు కొందాం.. అనే దృక్పథంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అలాగే మత్స్య కారులకు రాయితీ ద్వారా డీజిల్, మర పడవలు, ఇంజన్ బోట్లు, మౌలిక సదుపా యాలు కల్పించి మత్స్యసంపదను పెంచుకొని ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచుకోవాలని, మత్స్యకారుల జీవితాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

అభివాదం చేస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావ్య క్రిష్ణారెడ్డిని టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా గెలిపించుకుంటా మంటూ పసుపు - జన సైనికులు కావలి పట్టణంలోనే తమ తమ జెండాలు ఊపుతూ కదం తొక్కారు. టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత టిడిపి - జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరుపుకుని తొలిసారిగా కావ్య క్రిష్ణారెడ్డి పరిచయం చేస్తూ ఏర్పాటు చేసిన ఈ ర్యాలీ అత్యంత ఉత్సాహంగా, దాదాపు 5వేల మంది కార్యకర్తల కోలాహలంతో ప్రజలను ఆకట్టుకుంది. ముసునూరు టిడిపి కార్యాలయం నుంచి మొదలైన టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పరిచయ ర్యాలీలో భారీగా తరలివచ్చిన అభిమాన జనం, జనసేన ఇంచార్జ్ అళహరి సుధాకర్, నియోజకవర్గ నేతలు అగ్రభాగాన నిలిచారు. ఎంఆర్ఓ ఆఫీస్ సెంటర్లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు. టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, అళహరి సుధాకర్, గుత్తికొండ కిషోర్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతిబాబూరావు, పోతుగంటి అలేఖ్య, తటవర్తి రమేష్, శ్రీహరి నాయుడు తదితరులు పలువురు నేతలు ముందుండి ఈ ర్యాలీని నడిపించారు. కనుచూపు మేర ట్రంక్ రోడ్డు పసుపుమయం అయింది. ఎన్‌టిఆర్ ఆశయ సాధకోసం, అభినవ చంద్రబాబు లక్ష్యం కోసం, యువనేత లోకేష్ బాటలో ట్రంక్ రోడ్డు నాయకులు భేరి రచించారు, సీనియర్ నేత మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన అళహరి సుధాకర్ సహకారంతో కావలి నియోజక వర్గ ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తానని టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ట్రంక్ రోడ్డు మీద ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు, వేమిరెడ్డి ఆయ్యప్పరెడ్డి విగ్రహాలకు పూలమాలలేశారు. అక్కడి నుండి ఏ స్థాయిలు మీదుగా శ్రీ కృష్ణ భగవాన్ మందిరం, పాతూరు పోలేరమ్మ బండలచ్చల పూజలు చేసుకుని కుక్కలగుంట బాడవ మీదుగా గమ్యస్థానమైన అక్కమ్మ బావిసెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది.

కావలిలో అభివృద్ధి శూన్యం

మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

అధికారంలోకి వచ్చింది మొదలు కమీషన్లు, కబ్జాలు, బెదిరింపులు, అదిలింపులు తప్ప నియోజక వర్గానికి ఏమిచేశారో చెప్పాలని ఎంఎల్‌ఎను ఉద్దేశించి టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. శనివారం సాయంత్రం రోడ్డు షో సందర్భంగా పాతూరు అక్కమ్మ బావి సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మట్టి, గ్రావెల్, ప్రభుత్వ వ్యవస్థలు, అంతరించి ఇళ్ల జాగా అన్ని వ్యవస్థలను అవినీతిమయం చేసిన ఎంఎల్‌ఏ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. పక్క నియోజక వర్గంలో రామాయపట్నంలో పోర్ట్ వచ్చి ఆయన గొప్పలంటే, కమీషన్ల యావలో మెరిక, పనుల కల్పనకు మోకాలొడ్డి అడ్డుపడింది హార్బర్ నిర్మాణం జాప్యానికి కారణమైన వ్యక్తి ఎంఎల్‌ఏ అని అన్నారు. ట్రంక్ రోడ్డు విస్తరణ పేరిట నాలుగేళ్ల క్రితం ప్రారంభించిన గొర్రెలు పోయిన ఊబి చెరువు ఆదుగు రోడ్ ఆయన వేయకుండా కాలక్షేపం చేస్తున్న వ్యక్తి ఎంఎల్‌ఏగా అవసరమా అని ప్రశ్నించారు. రూ.100 కోట్లతో అమృత్ పథకంలో చంద్రబాబు నాయుడు సంగం నుంచి కావలికి డైరెక్ట్ పైప్‌లైన్ మంజూరు చేసి, ఇంటింటికీ 24/7 మంచినీటిని ఇవ్వాలని తలపెడితే జరుగుతున్న పనులను నిలువాల ఆపించిన వ్యక్తి ఈ ఎంఎల్‌ఏ అన్నారు. ఎంఎల్‌ఏగా గెలిపిస్తే కావలిలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులతోపాటు వెంగళరావునగర్ 100 అడుగుల రోడ్ వద్ద ఆర్.ఓ.బి నిర్మాణం- ట్రంక్ రోడ్డుతో అనుసంధానం, రింగ్ రోడ్డు, అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, హై టెక్నాలజీ డిజిటల్ లైబ్రరీ వంటి సౌకర్యాలు కల్పిస్తా అంటూ తన లోకల్ మేనిఫెస్టోను ప్రస్తావించారు. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు కృషి చేస్తానన్నారు. కావలి కాలువ విస్తరణ చేసి సముద్రం వరకు ప్రతీ ఎకరా సోమశిల ఆధారిత సాగు జరిగేలా చూస్తానని హామీనిచ్చారు. సభలో ఆయనతో పాటు జనసేన ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్, జన సైనికులు, టిడిపి నాయకులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

వ్యక్తిగత ఆరోపణలు చేయడం వైసిపి నాయకులకు సరికాదని బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలు మండల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిడిపినేత మాలేపాటి నాగేశ్వరరావు సీనియర్ నాయకులు విజయ్ యాదవ్, పైడి హర్ష, రాము మాట్లాడుతూ వైసిపి కన్వీనర్ రఘు టిడిపి వారిపై చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలు సరికావని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు కప్పరాల తిప్పలు మట్టితోలింది వైసిపి ఎంఎల్‌ఏ షాడో సుకుమార్ రెడ్డి కాదా అని, టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డిపై నిందలు వేయడం సరికాదని, కోవూరుపల్లి చెరువును ఆక్రమంగా ఆక్రమించి ఎస్‌టి కాలనీలో బిల్డింగ్ కట్టుకుంటున్న మీ వైసిపి పార్టీ నాయకులు కాదా అని, వైసిపి పార్టీలో జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలను ప్రజలు చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బ్రమరాదం పడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్ సుధీర్, కాంట్రా రఘురాం నాయుడు, ఎల్ మాధవరావు, సన్యాసి శ్రీధర్, మహమ్మద్ భాషా, ఆవుల సురేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జెవివి కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని రవినర్సింగ్ హోమ్‌లో జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ కమిటీ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్.ఖాదర్‌బీ హాజరయ్యారు. ఈ సమావేశంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరిలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జె.వి.వి.ఆధ్వర్యంలో జరుపబడిన సైన్స్ వారోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోశాధికారి టి.సుబ్బారావు శర్మ ప్రవేశపెట్టిన కార్యాచరణ ఏకగ్రీవంగా ఆంగీకరించింది. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా విద్యార్థులలో, ప్రజలలో శాస్త్రీయ దృక్పథం, ఆలోచనలను పెంపొందించడానికి, మూఢనమ్మకాలు, దురాచారాలు, భావాలను నివారించడానికి వారంలో ప్రతి మంగళవారం లేదా శుక్రవారాలలో కావలి పట్టణంలో ఏదో ఒక పాఠశాలను ఎంచుకొని అవగాహన కార్యక్రమం జరపాలని కమిటీ తీర్మానించారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యురాలు జి. కళ్యాణి, సంయుక్త కార్యదర్శులు షేక్.ఖాదర్ భాషా, గాదిరెడ్డి. మురళీకృష్ణ, కావలి పట్టణ కార్యవర్గ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, కె.జాన్, ఎం.వి.ఎన్. ప్రసాదరావు, ఎమ్.వి. రమణయ్య, ఎం.హరిచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేలు వితరణ

రూ.50వేలు చెక్కును అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లల విద్య అవసరాల కోసం ప్రవాస భారతీయులు ఒట్టూరు.సుధాకర్ - చిత్రకళ్యాణం వారి కుమారుడు ఒట్టూరు.సుచిర్ జ్ఞాపకార్థంగా శనివారం రూ.50వేలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రకు వితరణగా అందజేశారు. వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న 32మంది పిల్లలకు నేడు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, పిల్లల పేర్ల పోస్టాఫీసులో ప్రతి నెలా రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విశ్రాంత ట్రైబల్ ఆఫీసర్, ఉదయగిరి ఆత్మకూరి.కల్లయ్య, ఎపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కావలి ప్రిన్సిపాల్ జి.సుజాత, కావలి పట్టణం నివాసులు పిల్లి రత్నయ్య విడతల్లో ఉంటున్న ఒట్టూరు. సుధాకర్ - చిత్రకళ్యాణం దంపతులు, ఒట్టూరు సుచిత్, నెలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి ముఖ్యఅతిథి ఆత్మకూరి.కల్లయ్య మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఆటోడ్రైవర్ సురేంద్ర సమాజ సేవకు అంకితం కావడం విశేషమన్నారు. సురేంద్ర ఇన్ని సేవలు కొనసాగించడానికి సహకరిస్తున్న ఆయన శ్రీమతి నిర్మలకు సహాయం అందజేస్తున్న దాతలను అభినందించారు. ఆటో డ్రైవర్ సురేంద్ర చేస్తున్న సేవలను ప్రోత్సహిస్తూ వారి కుమార్తె అల్లుడు ఒట్టూరు.సుధాకర్ - చిత్రకళ్యాణం సంస్థకు రూ.50వేలు విరాళంగా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మరో ముఖ్య అతిథి గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ సురేంద్ర నిరుపేద అయినా కూడా తాను సంపాదించిన దానిలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం చూసి తాను కూడా ఈ రోజు నుండి ఈ సంస్థద్వారా సేవలందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా 32మంది పిల్లలను అక్కున చేర్చుకుని వారి సంరక్షణకు అవసరమైన నిత్యావసర వస్తువులు, బియ్యం, పోస్టాఫీసులో ప్రతి నెలా నగదు జమ చేయడం గొప్ప విషయమని తెలిపారు. పిల్లలను దత్తత తీసుకొని సహాయం అందజేస్తున్న దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.సేధు మాధవన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్లో ఎలక్షన్‌కు సంబంధించిన పలు వివరాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సెక్టోరియల్ అధికారులకు శిక్షణ పూర్తయి ందా.. వారంతా వారికి కేటాయించిన రూట్లలో పోలింగ్ కేంద్రాలను నిశితంగా పరిశీలించారా.. అని ప్రశ్నించారు. అదేవిధంగా వచ్చిన క్లెయిమ్స్‌ను ఎప్పటికప్పుడు పారదర్శకంగా పరిశీస్తున్నారా అనే విషయాలను కూడా ఆయన ఆరా తీశారు. ప్రతి బిఎల్ఓ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో వచ్చిన క్లెయిమ్స్‌ను ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనల ప్రకారం పరిష్కరిస్తున్నారా ప్రశ్నించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ మధు ఉన్నారు.

మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కోవూరు : దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న వారు మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వైఎస్ఆర్ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

యువత భవిష్యత్తే లక్ష్యం

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర యువత భవిష్యత్తే లక్ష్యంగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి ఇక్కడ బిజెపి - జనసేన పార్టీలతో పొత్తు కలవటం చారిత్రక అంశమని టిడిపి పార్టీరాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. శనివారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్రంలోని నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం, లక్షల ఎకరాల సాగు భూములు ఉన్నప్పటికీ నీటికి నోచుకోని రైతాంగం కోసం, రాష్ట్రానికి ఒక చిరునామాగా ఉండాల్సిన రాజధాని కోసం బిజెపి, జనసేనలతో టిడిపి పొత్తు కుదుర్చుకోవాల్సి వచ్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పరిపాలనకు చరమగీతం పలకాల్సిందేనని మూడు పార్టీల పొత్తుతో వైసిపి పతనం కాక తప్పదన్నారు. మద్యపానం పూర్తిగా నిషేధిస్తానని అధికారం రాగానే నాశరకం మద్యం అమ్మి సొమ్ము చేసుకుంటూ ఎంతో మంది మృతికి ప్రభుత్వమే కారణమైందని ఈ రాష్ట్రంలో జరిగిన మద్యం మరణాలన్నీ ప్రభుత్వ హత్యలు అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై విరక్తి చెంది ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని అవినీతి అక్రమాలు చేసే వైసిపి ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిజెపి జనసేన పొత్తుతో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఎలిసె రమణారెడ్డి, రవీంద్రబాబు, శంకర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, సుబ్బారెడ్డి, రమణ పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పడుగుపాడు పంచాయతీ వైకెఆర్అండ్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రాంగణంలో 70వ అంతర్ జిల్లాల పురుషుల కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. నెల్లూరు జిల్లా కడ్డీ అసోసియేషన్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ పోటీలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ప్రత్యేక దృష్టి సారించారు. ఎపి కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పి.పద్మజా బాల, జిల్లా కబడ్డీ అసోసియేసన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.లవకుమార్, అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు పి.జాన్సన్. కార్యదర్శి విజయానందు ప్రత్యేకంగా చొరవ తీసు క్రీడాకారులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : పాఠశాలల్లోని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీ డాక్టర్ జస్టిస్ కె.మన్మధరావు పేర్కొన్నారు. కొండబిట్రగుంటలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఎపి హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ కె.మన్మధరావు దర్శించుకున్నారు. కొండ బిట్రగుంట మండల ప్రజా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ప్రసాద్‌రావు పాత బిట్రగుంట జెడ్‌పి పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకారావులు పాఠశాలకు హైకోర్టు జడ్జిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ చదువు, విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ మారుతున్న విద్యార్థుల ఆలోచన ధోరణి, వీటి మీద విద్యార్థులతో తన అనుభవాలను, ఆలోచనలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జయమ్మ, సరస్వతీ నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ ప్రసాద్ రావు, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలికి చెందిన డాక్టర్ రవికిరణ్ తన తండ్రి ఎ జె ప్రసాద్ జ్ఞాపకార్థం బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాథలకు నిత్యావసర వస్తువులు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ తన తండ్రి ఆదరణ కేంద్రానికి తనవంతు సహాయం చేసేవారని, అదే ఆనవాయితీగా ఆయన తదనంతరం తాను సహకారం అందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి రావు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సుజన, ఆదరణ కేంద్రంలోని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

KAVALI MUNICIPALITY

Roc.No.1474/2010/E1 **QUOTATION NOTICE** Dated : 07/03/2024

Sealed Quotations is invited from the experienced and interested consultants for 3rd PARTY QUALITY ASSURANCE AGENCIES fro Quality Control works, core Cutting works in Kavali Municipality duly specifying consultancy charges.

QUALIFICATION : 3 YEARS Experience (2021-22, 22-23 & 23-24 in the Quality Control & Core cutting works, Must have Own Lab facility with all equipments available.

The Commissioner, Kavali Municipality reserves all rights to cancle, reject or postpone and advance any Quotation / Bid without assigning any reason thereof.

Last date submission of Quotation / Bid: 13/03/2024 Upto 4.00 P.M.

For more details please contact : Mobile : 9849908033.

COMMISSIONER
Kavali Muncipality, SPSR Nellore District.

BEFORE THE ADMINISTRATOR
GENERAL-STATE SUCCESSION COURT
(For The States of Andhara Pradesh)
(Testamentary & Intestate Jurisdiction)
AT HIGH COURT, Amaravati
(DISTRICT JUDGE CADRE)
CA.No. 2 of 2024

BETWEEN:
M.V.Sreedhar Kumar S/o Late **M.Ramakrishnaiah,** F-101, G.K.Enclave, OPP: Saibaba Temple, Balajinagar, Kukatpally, Hyderabad-500072.Telangna & Another ….Applicants
AND
1. **The Tahsildar, Nellore,** SPSR Nellore Dist.
2. All Concerned ...Respondent/s

PUBLIC NOTICE

The above named Applicant has filled the C.A.No.2 of 2024 for grant of Succession Certificate/Letter of Administration U/s 29 of the Administrator General Act, 1963 for Transfer/Mutate the Immovable asset Plot. No.126 at Jayanagar Colony,Padarupally ,Nellore to the Extn. Of 33 1/3Anknams or 222.969 Sq,Mts. in the name of deceased Late Late M.Ramakrishnaiah (Date of Death 03.02.2000)who is the father of Applicants to be effected by the 1st Respondent, The said CA.Stands posted on 19.04.2024 at 11:00 AM. If anybody have got any objection for grant of the above relief in favour of the said Applicant they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the Rules.

By order of the
Administrator General Court
SRI **G.SIVA PRASAD REDDY**
Advocate for the APPLICANT
13-65,Sitanagaram,Tadepalli,Guntur Dist.
Cell: **9963941199**

BEFORE THE ADMINISTRATOR
GENERAL-STATE SUCCESSION COURT
(For The States of Andhara Pradesh)
(Testamentary & Intestate Jurisdiction)
AT HIGH COURT, Amaravati
(DISTRICT JUDGE CADRE)
CA.No. 3 of 2024

BETWEEN:
Sujatamma Penubolu, W/o Late **P.Pichi Reddy,** 26-26-188 F-104,Srivari Orchids, 10th Line, Roshan Tennis Back side,ISCON City,Nellore. ...Applicant.
AND
1. **Andhra Pragathi Gramina Bank,** North Rajupalem, SPSR Nelllore Dist.
& ALL CONCERNED ... Respondent/s

PUBLIC NOTICE

The above named Applicant has filled the C.A.No.3 of 2024 for grant of Succession Certificate/Letter of Administration U/s 29 of the Administrator General Act, 1963 for Operation of Fixed deposit amount of Rs5,00,000/-(Five lakhs only)by way of Fixed Deposit No.229678 with Acc No.91066401884 In the 1st Respondent Bank in the name of deceased Late Penubole Pitchi reddy (Date of Death 06.11.2017)who is the husband of Applicant. to be effected by the 1st Respondent, The said CA.Stands posted on 19 April 2024 at 11:00 AM. If anybody have got any objection for grant of the above relief in favour of the said Applicant they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the Rules.
By order of the
Administrator General Court
SRI **G.SIVA PRASAD REDDY**
Advocate for the APPLICANT
13-65,Sitanagaram,Tadepalli,Guntur Dist.
Cell : **9963941199**

SPL -II JUDGE
Before the Motor Accident Claims Tribunal at Chennai
M.C.O.P.No.4945/2023

Mannam Chinnama Reddy ... Petitoner
Versus
1. **Anumulagundam Manoj Kumar**
2. **TATA AIG General Ins. Co. Ltd.,**
... Respondents

To,
Anumulagundam Manoj Kumar,
D.No.19, Kotha Mangam Peta, Kodur Kotha Mangampet, Obulavaripalli, Kodur, Cuddapah, Andhra Pradesh - 516 105.
... 1st Respondent

Sir,
Please take notice that the above case has been posted to **08-04-2024** for your appearance, appear in person or through your pleader, failing which the matter will be decided in your absence.

Mr. M.PACHAIYAPPAN, B.A., B.L.,
Counsel for pettioner, Chennai.